# Telangana Joint Action Committee (TJAC)

Date: 22-08-2012

శ్రీయుత గౌరవనీయులైన హోంశాఖ మాత్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్ గారికి.
ఆర్యా,

**విషయం:- ప్రజాసమస్యలపై ఎమ్మెల్యేలు చేపట్టిన దీక్షను భగ్నంచేసి అక్రమంగా చేపట్టిన అరెస్టుల గురించి.**

రైతులు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఎమ్మేల్యేలు చేపట్టిన దీక్షను భగ్నంచేసి అరెస్టు చేయడం అక్రమమని మేము భావిస్తున్నాం. ప్రజాసామ్య వ్యవస్థలో శాసన సభ్యులు ప్రజా సమస్యలపై స్పందించి ఏ ఆఫీసుకైనా వెళ్ళవచ్చు. శాంతియుతంగా చట్టబద్దంగా సమస్యల పరిష్కారానికని తమ నిరసనను కూడా వ్యక్తపరచవచ్చు. ఈ నేపథ్యంనుంచే మేము అరెస్టును ప్రజాస్వామిక విలువలకు వ్యతిరేకమని భావిస్తున్నాము. అరెస్టయిన ఎమ్మేల్యేలలో దాస్యం వినయ్‌భాస్కర్ గారిని, ఏనుగు రవీందర్‌రెడ్డి గారిని రాత్రిపూట జైలుకు తరలించిన విషయం మీకు తెలిసే వుంటుంది. ఏ వ్యక్తిని కూడా సాయంత్రం 6 గంటల తర్వాత జైల్లోకి తీసుకోకూడదనే రూల్స్‌ను కూడా ఉల్లంగించి ఇద్దరు ఎమ్మేల్యేలను జైలుకు పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఇప్పటికైనా అరెస్టయిన ఎమ్మేల్యేలను విడుదల చేయాలని, శాంతియుత నిరసనకు అవకాశం కల్పించాలని కోరుతున్నాము.

ఇట్లు
భవదీయులు